# చామంతి పువ్వు

రచన: యం. పద్మావతిదేవి

"పిన్నీ! పిన్నీ! ఈ చామంతిపువ్వు ఎక్కడ చేయించావో కాని చాలా బాగుందిసుమా" అంది జానకి. గిరిజ చిన్నారిచిట్టి జడనుసవరిస్తూ "అబ్బో అది ఈనాటిదా, పదేళ్ళనాటిది. మా నాన్న గారు బాలతొడుగుక్రింద పెట్టిందే అది కూడాను" అని పుట్టింటివారిచ్చిన వస్తువును మెచ్చుకున్నారనే సంతోషాతిశయంలో, సాగతీసు కుంటూ చెప్పింది సుందరమ్మ. తర్వాత కొంత సేపు గిరిజతో ఆడుకొని, చీకటిపడడంవల్ల జానకియింటికి వెళ్ళిపోయింది.

జానకి సుందరమ్మగారి పొరుగింటిపిల్ల. ఈ యింటికి ఆ యింటికిమధ్య ఓ చిన్నతడికే అడ్డం రెండుకుటుంబాలు మధ్యతరగతికి చెందినవే. జానకి రాఘవయ్య, రంగమ్మగార్ల ఏకైకపుత్రిక ఆయన తాలుకాఫీసులో హెడ్ గుమాస్తాపని చేస్తున్నాడు. జానక్కి సుమారు పన్నెండేళ్లుం టాయి బడికివెళ్ళే సమయాలలోతప్ప తక్కిన కాలమంతా గిరిజతో గడిపేది తనుతప్ప ఇంట్లో పిల్లలెవ్వరూ లేకపోవడంవల్ల గిరిజఅంటే ఆ పిల్లకు పంచప్రాణం గిరిజకప్పుడే మూడవ యేడువచ్చింది వచ్చీరాని మాటలతో చూడ డానికి ముచ్చటగాఉంటుంది. గిరిజ సుందరమ్మ గారి ప్రథమ సంతానం అందులోనూ లేకలేక పుట్టినందువల్ల ఆవిడకా పిల్లంటే తగనిముద్దు. రోజు కొకతీరుగా ముస్తాబుచేస్తూండేది.

పై సంభాషణ జరిగిన మరుసటిరోజు సుంద రమ్మ జడవేసి ముస్తాబుచేద్దామని గిరిజను పిలి చింది. జడ విప్పుదామని పట్టుకొని చూస్తే, చామంతిపువ్వు కనిపించలేదు. చామంతిపువ్వు ఏమైనట్లు? ఆవిడగుండె ఝల్లుమన్నది. ఎక్క డైనా పెట్టి మరిచిపోయానేమో ననుకోవడానికి నిన్ననేగా తను పెట్టిలోనుండి తీసి, జడలో పెట్టింది. జానకి మెచ్చుకుందికూడాను! పోనీ పనిమనిషి తీసిందేమో నని అనుమానపడడానికి అది మధ్యాహ్నం రెండింటికే పనిచేసి వెళ్ళి పోయింది. జానకి అయిదింటికికదూ ఇక్కడకు వచ్చింది, కొంచెంసేపాడుకొని, సుమారారింటి కేమో వెళ్ళిపోయిఉంటుంది, అతర్వాత చామంతి పువ్వు ఉందోలేదో తనుచూడలేదు. అయినా జానకి అలాంటి వంచాలపువని చేస్తుందా? అంత అగత్యం ఏం పట్టిందా పిల్లకు? అయినా అందరూ అగత్యంఉండే దొంగతనం చేస్తారా! ఆ దొంగ బుద్ధి అలాంటిది. ఇంతకూ సొమ్ము బహుపాపి ష్టిది. అవును కాబట్టే తనకిల్లాటి పీచపు టాలో చనలు వస్తున్నాయా? లేకపోతే జానకిమీద తన కటువంటి అనుమానంకలగడం సమంజసమేనా? ఇత్యాది ఎడతెగని ఆలోచనాపరంపర లామె మెదడులో గిఱ్ఱున తిరుగుతున్నాయి

"అమ్మా! చామంతిపువ్వుపెట్టి జడవెయ్యవే జానకక్కాయి కదంటే ఎంతోయిష్టం" అంటూ గారాంగుడుస్తున్న గిరిజ మాటలతో సుందరమ్మ తిరిగి లోకంలోపడింది.

"ఈపూటకు ఉత్తజడేవేస్తాను చామంతి పువ్వు కనిపించడంలేదు" అంది.

"విన్న వేచేవుగా నాకిప్పుడదే కావాలి. ఎక్కడ దాచేవో చెప్పు" అంటూ మారాంచేయడం మొదలు పెట్టింది-

వస్తువుపోయిందనే కోపంవచ్చి, సుందరమ్మ ఆఏడుపు భరించలేకపోయింది- వెంటనే "చెప్పితే వినక ఏమిటాగోలా" అంటూ నాలుగు చరిచింది గిరిజ వీపుమీద, దాంతో గిరిజ ఏడుపు ఒక్కసారి తారస్థాయి నందుకున్నది

ఏడుపువిని ప్రక్కభాగంలోని శాంతమ్మ "ఎందుకమ్మా! పిల్లఅలా గోలపెట్టి ఏడుస్తున్నదీ?' అని ప్రశ్నించింది-

సుందరమ్మ జవాబు చెప్పకముందే గిరిజ "చూడు మరి అమ్మ చామంతిపువ్వుపెట్టి జడ వెయ్యమంటే కొట్టింది- నిన్న పెట్టింది- ఇప్పు డడిగితే పోయిందంతుంది. జానకక్కాయి కదంటే ఎంతో ఇష్టం" అంటూ అమ్మ మీద ఫిర్యాదుచేసింది.

"అదేమిటీ? చామంతిపువ్వు పోయిందా? విజమేనా?" అంటూ సుందరమ్మ నడిగిందావిడ.

సుందరమ్మకసలు విషయం చెప్పక తప్పింది కాదు- శాంతమ్మ కొద్దిగా నడివయస్సు దాటిన మనిషి, అందులోనూ పూర్వకాలపు మనిషేమో సోదంటే బహునమ్మకం అందుచేత సుందరమ్మ చేమంతిపువ్వుసంగతి చెప్పగానే "అన్నట్లు సోదె అడిగితే ఏవిషయమూ తేలిపోతుంది- అడగడం మరిచేను- జానకి నిన్న దాన్నిగురించి ఏమో అంటున్నట్టుందే?'' అని అడిగింది.

"అబ్బే ! ఏమీలేదు! బాగాఉందని మెచ్చుకుం. దంతే" వని జవాబిచ్చింది సుందరమ్మ.

శాంతమ్మ కొంచెంసేపు సావధానంగా ఆలోచిస్తున్నట్టు మొహంపెట్టి చివరకు ఎందుకైనా మంచిది. ఇల్లంతా ఓసారి వెతుకు కనపడక పోతే సాయంత్రం సోదె అడుగుదాము. నాకు తెలిసిన సోదెమనిషి ఒకతెఉంది. బహు ఖచ్చితంగా చెప్పెయ్యగల మనిషిలే" అంటూ తన పనిలో నిమగ్నురాలయింది-

సుందరమ్మ ఇల్లంతా వెదికింది. ఎక్కడా దాని జాడేలేదు. వెట్టికాకపోతే నిన్న[సాయంత్రం జడలోపెట్టింది ఎక్కడవెదికితే కనిపిస్తుంది ? అనుకున్నట్టే, ఆ సాయంత్రం శాంతమ్మ సోదె మనిషిని పిలిపించింది. సోదెమనిషిని చూడగానే అన్నిభాగాలలోని అమ్మలక్కలు అక్కడ గుమిగూడేరు సోదెమనిషి ఏమిటో దానిరాగాలు, దీర్ఘాలతో శాంతమ్మ మధ్యమధ్య అందిస్తున్న మాటల సహాయంతల్ల సోదె ముగించింది. సుందరమ్మ కొక్కముక్కయినా అర్థంకాలేదు. ఆ ముక్కే శాంతమ్మతో నన్నది. శాంతమ్మ నాకు నాకు బాగా తెలిసింది నేచెప్పుతా విను. నేచెప్ప లేదూ బహు నిక్కచ్చిగా చెప్పుతుందని. ఓ వస్తువుపోయింది. దాన్ని వృద్ధిలోకి వస్తున్న కొమ్మతీసింది. ఆకొమ్మ ఈ యింటికి సమీపంలోనే వుందనీ చెప్పింది" అంటూ తనకుగల సోదెపరిజ్ఞానాన్ని వెల్లడించింది.

ఈసోదె గలాభావిని రంగమ్మ గోడ దగ్గరకు వచ్చి "దేనికీ సోదెఅడుగుతున్నారు?" అని అడిగింది జానకింతవరకూ సుందరమ్మ యింటికి రాకపోవడంచేత, పాప మామెకింకా ఈవార్త అందలేదు.

అందులో ఓఆవిడ "ఏముంది! చామంతి బిళ్ల పోయిందట. నిన్న సాయంత్రంవరకూ ఉందిట. సాయంకాలం మీజానకిచూసి ఎంతో మెచ్చుకుందట కూడాను. తెల్లారిచూస్తే లేదు అంటూ వ్యంగ్యంగా చెప్పింది.

వ్యంగ్యంలోగల అర్థాన్నిగ్రహించి రంగమ్మ గతుక్కుమని వెంటనే "అయితే ఏమిటని వచ్చిం,దేమిటి?" అని తిరిగి ప్రశ్నించింది. శాంతమ్మ లోగడచెప్పింది మరోసారి ఏకరువు పెట్టింది. దాంతో, రంగమ్మకు తలకొట్టివేసినట్లయింది, ఏమి చెయ్యడానికి తోచక ఎలాగో ఇంట్లోనికి

వెళ్ళిపోయింది, సుందరమ్మ భాగంలో కూడా. చీకటి పడడంవల్ల, అమ్మలక్క లందరూ సమావేశం ముగించి ఎవరిభాగంలోనికి వారు వెళ్ళిపోయేరు.

సాయంత్రం బడినుండి రాగానే జానకిని రంగమ్మ, "నేచెప్పుతూంటే విన్నావా? ఆ పిల్లను చేరదియ్యవద్దనని ఈమారు తీసుకొవిరా చంపుతాను. పేరుపెట్టి అనాలా ఏమిటి? అందరూ నీమీదే అనుమానపడుతున్నారు" అని బాగా రూడించి, వడ్డించింది అపవాదు భరించలేక, కొట్టఇదేకాని, ఎన్నడూ చెయ్యిజేసుకొని ఎరుగని పిల్లను కొట్టేనన్నదిగులూ, ఈ అపవాదుతో ఆ లేతహృదయమెంత క్షోభపడుతుందో ననేభయం ఆవిడ కారాత్రి నిద్రలేకుండాచేసినయ్ కాని ఏం చేయగలదు? పొరుగువారన్న సూటిపోటీ మాటలను భరించలేక పిల్లమనస్సు నిష్కారణంగా నొప్పించింది, ఆవ్యధతో జానకి నావిడ శత విధాల అనునయించ ప్రయత్నించసాగింది కాని! జానకి నానాటికి బెంగలో దిగులుగా ఉండడం ప్రారంభించింది.

ఏది ఎలాగున్నా కాలప్రవాహాని కడ్డుఉందా? మనకు సంతోషంగా ఉన్నట్లయితే రోజులిట్టే గడచిపోయినట్లుంటాయి. విచారంగా ఉన్నట్లయితే కాలం భారంగా దొర్లుతుంటుంది, అంతే వ్యత్యాసం. ఈ పైసంఘటనజరిగి అప్పుడే పదిహేను రోజులు గడిచిపోయాయి. సుందరమ్మ నానాడు ఏమీతోచక మందాలన్నీ తుక్కిగాఉంటే విగించడం మొదలుపెట్టింది, తనమందం విగిస్తుంటే, ఏమిటో పచ్చగా తళతళా మెరుస్తూ కవిపించింది ఏమిటనిచూస్తే, చామంతిపువ్వే!,

---


ఉబ్బసపు రోగమునకు



శాస్త్రయుక్తమైన చికిత్స

ఉబ్బసపురోగము చిటికలతోనూ మంత్రములతోనూ తదితర విధములైన ఔషధములతోనూ అప్పటికప్పుడు తగ్గినట్లు కనిపించినా ఈ మందులవలన అది దీర్ఘరోగముగామారుట తప్ప ఏమియు లాభము లేదు.

పురోహిత శ్వాసహారి అనేక సంవత్సరములుగా వైద్య శాస్త్రమునకు తెలిసినదే ఉబ్బసమునకు సరియైన శాస్త్రయుక్తమైన మందు యిదే అని అందరికీ తెలిసినదే. చక్కగా జీర్ణం అవుతుంది. క్రమక్రమంగా ఆరోగ్యం చేకూరుతుంది. ఊపిరితిత్తులు బలపడుతవి. ఉబ్బసం శాశ్వతంగ నివారణ మగును మందు కెమిస్టు లందరివద్ద 3.ఔ 6. ఔ.12. ఔ. ల సీసాలలో రు. 3/8. రు 6/-, 10/- లకు దొరకును. లేదా డాక్టర్ పురోహిత్ ఫార్మసీ కొల్హాపూర్. యస్. యమ్. సి. గారికి వ్రాయుడు.



పురోహిత శ్వాసహారి

మద్రాసు స్టాకిస్టులు అప్పాఅండ్ కో, జె. బభాయ్ అండ్ కో. దాదా అండ్ కో. రాజమండ్రి: ఈశ్వరదాస్ అండ్ కో. బెజవాడ బెజవాడ మెడికల్ స్టోర్సు. విశాఖపట్టణం వైజాగ్ మెడికల్ స్టోర్సు. సికింద్రాబాద పుండలిక్ అండ్ కో, సుభ్రిక్ వీధి, నెల్లూరు సి.ఆర్. గోపాల్ బ్రదర్సు, ట్రంకురోడ్డు, ఒంగోలు ధన్వంతరి మెడికల్ స్టోర్సు, గుంటూరు మెడికల్ అండ్ ఆప్టికల్ ఎంపోరియం, గుడివాడ గుడివాడ మెడికల్ స్టోర్సు, ఏలూరు: రావ్ మెడికల్ స్టోర్సు, కాకినాడ: లక్ష్మీనారాయణ అండ్ కో, మచిలీపట్టణం: మచిలీపట్టణ మెడికల్ స్టోర్సు.